నిత్యాన్నదానం ప్రారంభం



బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ టీటీడీ శ్రీవారి ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని శనివారం ఆలయ నిర్వాహకులు ప్రారంభించారు. ఇక నుంచి ప్రతి రోజూ మధ్యాహ్నం వేళలో అన్నదానం ఉంటుందన్నారు. శని, ఆదివారాలతో పాటు ప్రత్యేక రోజుల్లో 2 వేల మంది వరకు, సాధారణ రోజుల్లో 500 మంది వరకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు.

మంత్రుల నివాసం ముట్టడికి యత్నం

బంజారాహిల్స్: మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, వారి సంక్షేమానికి రూ. 500 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మున్నూరుకాపు తెలంగాణ రాష్ట్ర నేతలు శనివారం బంజారాహిల్స్‌లోని మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి యత్నించారు. పోలీసులు అడ్డుకొని వారిని స్టేషన్‌కు తరలించారు. మున్నూరు కాపు తెలంగాణ అధ్యక్షుడు వనమాల ప్రవీణ్, బండి సంజీవ్, యాదాక్రాంతి, లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

17 నుంచి రాష్ట్ర సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ పోటీలు

మలక్‌పేట: ఈ నెల 17 నుంచి 9వ రాష్ట్ర సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కరెడ్ల శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 14 తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.. వివరాలకు 98480 15443, 77889 93006లలో సంప్రదించవచ్చన్నారు.

న్యూస్‌రీల్

విద్యార్థిని పట్ల అసభ్య ప్రవర్తన

- పీఈటీని చితకబాదిన పేరెంట్స్

అత్తాపూర్: విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పీఈటీ) విష్ణును చితకబాదారు. అతనిపై చర్యలు తీసుకోవాలని ఓ బాలిక తల్లిదండ్రులు అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ పులి యాదగిరి, ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. అత్తాపూర్ గోల్డెన్ ప్యాలెస్ హోటల్ సమీపంలోని ఓ పాఠశాలలో పాండురంగానగర్‌కు చెందిన ఓ బాలిక 8వ తరగతి చదువుతోంది. కొంత కాలంగా ఇక్కడి పీఈటీ విష్ణు విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు ఫోన్ చేస్తూ ఇబ్బందులు పెడుతున్నాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, విద్యార్థి నాయకులు స్థానికులతో కలిసి శనివారం ఉదయం పాఠశాలకు చేరుకున్నారు. గొడవ జరుగుతుందని గమనించిన పాఠశాల యాజమాన్యం పీఈటీ విష్ణును పాఠశాల 4వ అంతస్తులోని ఓ గదిలో దాచిపెట్టింది. విషయం తెలుసుకున్న విద్యార్థి నాయకులు, కుటుంబ సభ్యులు వెళ్లి విష్ణును బయటకు తీసుకువచ్చి చితకబాది పోలీసులకు అప్పగించారు. పాఠశాల ప్రిన్సిపాల్ గదిలోని కంప్యూటర్లను ధ్వంసం చేశారు. విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న పీఈటీ విష్ణును వెంటనే తొలగిస్తామని ప్రిన్సిపాల్ వినీత హామీ ఇచ్చారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చారిత్రక కట్టడాల పునరుద్ధరణకు చర్యలు

- కమిషనర్ రోనాల్డ్ రాస్



చార్మినార్: చారిత్రక కట్టడాల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నట్లు జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ అన్నారు. శనివారం పాతబస్తీలోని చెత్తబజార్ కమాన్ హుస్సేనీ ఆలం కమాన్, షేక్ ఫయాజ్ కమాన్, దివాన్‌దేవిడీ కమాన్, డబీర్‌పురా కమాన్, రాణిగంజ్ కమాన్‌లను పరిశీలించి పునరుద్ధరణ పనులను చేపట్టేందుకు ఈఎన్సీ జియావుద్దీన్‌తో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో చార్మినార్ పెడస్ట్రియన్ ప్రాజెక్టు ద్వారా సుమారు రూ.60 కోట్లతో 13 పనులు పూర్తి కాగా.. మిగతావి అభివృద్ధి దశలో ఉన్నాయన్నారు. హైదరాబాద్ వారసత్వ సంపదను భావితరాల వారికి అందించాలనే నేపథ్యంలో మూడు పురాతన హెరిటేజ్ భవనాల పునర్నిర్మాణం, పరిరక్షణకు రూ.18 కోట్ల వ్యయంతో మొజాం జాహీ మార్కెట్, మౌలాలి కమాన్, క్లాక్ టవర్ పనులను చేపట్టినట్లు తెలిపారు. రూ.30 కోట్ల వ్యయంతో చేపట్టిన ముర్గీచౌక్ పునర్నిర్మాణ పనులు, రూ.30 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన సర్దార్ మహల్ పునరుద్ధరణ పనులు వేగంగా పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, జోనల్ కమిషనర్ వెంకన్న, డిప్యూటీ కమిషనర్ నాయక్, చార్మినార్ జోన్ ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి, కులీ కుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ ఈఈ శంకర్, మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెల కట్టలేనివి

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



గోల్కొండ: పారిశుద్ధ్య కార్మికుల సేవలకు వెలకట్టలేమని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. కార్వాన్ నియోజకవర్గంలో పారిశుద్ధ్య కార్మికురాలు ఏడుమేకల అలివేలు ఆకస్మికంగా మృతి చెందడం తనను కలచి వేసిందన్నారు. శనివారం అలివేలు మృతురాలి కుటుంబ సభ్యులు మేయర్‌ను ఆమె నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా అలివేలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. కోవిడ్ సమయంలో పారిశుద్ధ్య కార్మికులు ఎంతో ధైర్యంగా విధులు నిర్వర్తించారని కొనియాడారు. వీధులను శుభ్రంగా ఉంచి మరిన్ని వ్యాధులు ప్రబలకుండా చిత్తశుద్ధితో పని చేశారని ఆమె ప్రశంసించారు. పేద కుటుంబానికి చెందిన ఏడుమేకల అలివేలు తన నెల జీతాన్ని తనవంతు సహాయంగా సీఎం సహాయ నిధికి ఇచ్చిందని, ఆమె చేసిన ఉత్తమ సేవలకు ఎన్నో అవార్డులు వచ్చాయని, ఉత్తమ కరోనా వారియర్‌గా ఆమె మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా అవార్డు అందుకుందని గుర్తు చేశారు. ప్రభుత్వం, జీహెచ్ఎంసీ అలివేలు కుటుంబానికి అండగా ఉంటుందని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ స్వామి యాదవ్, బల్దియా డిప్యూటీ కమిషనర్, ఏఎంహెచ్‌వో తదితరులున్నారు.



రాజ్‌భవన్ వద్ద ఆర్టీసీ సిబ్బంది నినాదాలు

రోడ్డెక్కని సిటీ బస్సు

చలో రాజ్‌భవన్‌కు ఆర్టీసీ కార్మికులు

- ఉద్యోగులు, విద్యార్థులకు ఇబ్బందులు
- ఎంజీబీఎస్, జేబీఎస్‌లలో పడిగాపులు
- మధ్యాహ్నం నుంచి తిరిగిన సర్వీసులు

సాక్షి, సిటీబ్యూరో: సిటీ బస్సు స్తంభించింది. ఆర్టీసీ కార్మికులు చలో రాజ్‌భవన్ ప్రదర్శనకు తరలివెళ్లడంతో శనివారం ఉదయం నుంచే బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఉదయాన్నే విధులకు హాజరు కావాల్సి ఉద్యోగులు, స్కూళ్లు, కళాశాలలకు వెళ్లాల్సిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ తదితర ప్రధాన రైల్వేస్టేషన్లకు వెళ్లాల్సిన ప్రయాణికులు, రైళ్లు దిగి ఇళ్లకు వెళ్లాల్సిన వారు సైతం బస్సులు అందుబాటులో లేకపోవడంతో ఆటోలు, క్యాబ్‌లను ఆశ్రయించాల్సి వచ్చింది. ఉదయం 10 గంటల తర్వాత సర్వీసులను పునరుద్ధరించినట్లు అధికారులు చెప్పినప్పటికీ మధ్యాహ్నం వరకు బస్సులు రోడ్డెక్కలేదు. రెండో షిఫ్ట్‌లో మాత్రమే వివిధ డిపోలకు చెందిన బస్సులు రోడ్లపై కనిపించాయి. ఎలాంటి ముందస్తు ప్రణాళికలకు అవకాశం లేకుండా ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆకస్మికంగా చేపట్టిన చలో రాజ్‌భవన్ కారణంగా తెల్లవారుజామున విధులకు హాజరు కావాల్సిన కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్‌లు తదితర సిబ్బంది విధులను బహిష్కరించి ప్రదర్శనకు తరలివెళ్లారు. దీంతో డిపోల్లోంచి బస్సులు బయటకు తీసేవాళ్లు లేకుండాపోయారు. సుమారు మూడువేల మందికి పైగా కార్మికులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నట్లు అంచనా.



ఎస్ఆర్‌నగర్ బస్టాప్‌లో ప్రయాణికుల పడిగాపులు



ఉప్పల్‌లో ఒకే బస్సులో కుక్కినట్టుగా.. కిక్కిరిసి..



ప్లకార్డు ప్రదర్శిస్తున్న మహిళా సిబ్బంది..

విద్యార్థుల ఇక్కట్లు..

- నగర శివార్లలోని ఇంజినీరింగ్ తదితర వృత్తి విద్యా కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఘట్కేసర్, హయత్‌నగర్, కీసర, ఇబ్రహీంపట్నం, బాచుపల్లి, మేడ్చల్, గండిమైసమ్మ, మొయినాబాద్ తదితర ప్రాంతాల్లోని కాలేజీలకు ప్రతిరోజు లక్షలాది మంది విద్యార్థులు రాకపోకలు సాగిస్తారు. ఉదయం, సాయంత్రం నగరశివార్లకు రాకపోకలు సాగించే సిటీ బస్సులు విద్యార్థులతో కిక్కిరిసిపోతాయి. కానీ శనివారం ఉదయమే ఎక్కడి బస్సులు అక్కడ ఆగిపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సెవెన్ సీటర్ ఆటోలు, ప్రైవేట్ వాహనాలు, బైక్‌లపై ఆధారపడాల్సి వచ్చింది.
- నగరంలో స్కూళ్లు, కాలేజీలకు వెళ్లాల్సిన విద్యార్థులు కూడా సకాలంలో వెళ్లలేకపోయారు. గ్రేటర్ హైదరాబాద్‌లో సుమారు 3.5 లక్షల మంది విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు. రూట్‌పాస్‌లు, సాధారణ నెలవారీ పాస్‌లపై రాకపోకలు సాగిస్తారు. ఉదయాన్నే ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలకు వెళ్లాల్సిన వారు కూడా ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చింది. ఎంజీబీఎస్, జేబీఎస్, దిల్‌సుఖ్‌నగర్, ఉప్పల్ తదితర ప్రాంతాల నుంచి ఉదయం పూట దూరప్రాంతాలకు బయలుదేరాల్సిన బస్సులు కూడా ఆగిపోవడంతో మహాత్మా గాంధీ, జూబ్లీ బస్‌స్టేషన్లలో ప్రయాణికులు గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వచ్చింది.

తారెత్తించిన ఆటోవాలాలు..

గ్రేటర్ హైదరాబాద్‌లోని 28 డిపోల్లో వందలాది బస్సులు నిలిచిపోవడంతో ప్రయాణికులు అనివార్యంగా ఆటోలను ఆశ్రయించాల్సి వచ్చింది. దీంతో ఆటోవాలాలు అడ్డగోలు దోపిడీకి పాల్పడ్డారు. సాధారణంగానే ఆటోడ్రైవర్లు ఇష్టారాజ్యంగా చార్జీలు వసూలు చేస్తారు. శనివారం బస్సులు ఆగిపోవడంతో మరింత దారుణంగా వసూళ్లకు దిగారు. బస్‌స్టేషన్లు, రైల్వేస్టేషన్లు, ఆస్పత్రులు తదితర ప్రాంతాలకు వెళ్లేవారు పెద్ద మొత్తంలో సమర్పించుకోవాల్సివచ్చింది. ప్రయాణికుల రాకపోకలు ఎక్కువగా ఉండే సమయంలోనే బస్సులు అందుబాటులో లేకపోవడంతో రెట్టింపు వసూళ్లకు పాల్పడ్డారు. ఇక నగర శివార్లలో తిరిగే సెవెన్ సీటరుల, షేరింగ్ ఆటోలు కూడా సాధారణ రోజుల్లో కంటే ఎక్కువ చార్జీలు తీసుకున్నట్లు ప్రయాణికులు విస్మయం వ్యక్తం చేశారు.



ఉప్పల్ డిపోలో బస్సులు నిలిపివేసి నిరసన



కూకట్‌పల్లి బస్ డిపో ఎదుట..

సిటీలోనే 'టాప్'గా

త్వరలో వీఎస్టీ ఫ్లైఓవర్ ప్రారంభం

- అంచనా వ్యయం రూ. 450 కోట్లు
- వంతెన మొత్తం పొడవు 2.6 కి.మీ

సాక్షి, సిటీబ్యూరో: నగరంలోనే అత్యంత ఎత్తులో.. మెట్రోరైలు మార్గంపైన నిర్మించిన ఫ్లై ఓవర్ త్వరలో ప్రారంభం కానుంది. వీఎస్టీ నుంచి ఇందిరాపార్కు వరకు నిర్మించిన ఈ ఫ్లై ఓవర్ ఈ నెలలో ప్రారంభం కానున్నట్లు మంత్రి కేటీఆర్ అసెంబ్లీలో తెలపడంతో, ఇప్పటికే పూర్తయిన ఈ ఫ్లైఓవర్‌కు తుది మెరుగులద్దే పనులు చేస్తున్నారు. నగరంలో ట్రాఫిక్ చిక్కులు తప్పించేందుకు వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి పథకం (ఎస్సార్‌డీపీ) కింద జీహెచ్ఎంసీ వివిధ ప్రాంతాల్లో ఫ్లై ఓవర్లు నిర్మిస్తోంది. వాస్తవానికి ఈపాటికే ప్రారంభం కావాల్సిన ఈ ఫ్లైఓవర్ పనుల్లో స్థల సేకరణ తదితర సమస్యలతో జాప్యం ఏర్పడింది. గుడి స్థలాన్ని సైతం సేకరించాల్సి వచ్చింది. కొద్దిరోజుల క్రితం ఈ ఫ్లైఓవర్‌ను తనిఖీ చేసిన మంత్రి కేటీఆర్.. పనులు సత్వరం పూర్తి చేయాల్సిందిగా ఆదేశించడంతో వేగం పెంచి పూర్తి చేశారు. ఎస్సార్‌డీపీ కింద జీహెచ్ఎంసీ ఇప్పటికే 32 పనులు పూర్తి చేసింది. ఫ్లై ఓవర్లలో ఇది 20వ ఫ్లై ఓవర్‌గా అధికారులు తెలిపారు.

ఎంతో ఎత్తులో..

ఎస్సార్‌డీపీ కింద ఇప్పటి వరకు నిర్మించిన ఫ్లై ఓవర్లు ఒక ఎత్తయితే. ఇది మరో ఎత్తు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ వద్ద ఈ ఫ్లై ఓవర్ మెట్రో మార్గాన్ని క్రాస్ చేయాల్సి ఉండటంతో మెట్రో మార్గం పైనుంచి దీన్ని తీసుకువెళ్లారు. అక్కడ భూమి నుంచి ఫ్లై ఓవర్ ఎత్తు 26 మీటర్లకు పైగా ఉందని జీహెచ్ఎంసీ చీఫ్ ఇంజినీర్ (ప్రాజెక్ట్స్)ఎం.దేవానంద్ తెలిపారు. బహుశా ఈ నెల రెండో వారంలో మున్సిపల్ మంత్రి కేటీఆర్ దీన్ని ప్రారంభించే అవకాశం ఉందని జీహెచ్ఎంసీ పేర్కొంది. ఎస్సార్‌డీపీలో పొడవైన ఫ్లై ఓవర్లలో ఇది మొదటి స్టీల్ ఫ్లైఓవర్ అని తెలిపింది. దీని అంచనా వ్యయం రూ.450 కోట్లు. ఫ్లై ఓవర్ పొడవు 2.6 కి.మీ.



ప్రయోజనాలు

- ఈ ఫ్లై ఓవర్(ఎలివేటెడ్ కారిడార్) అందుబాటులోకి వచ్చాక ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ వద్ద ట్రాఫిక్ తగ్గుతుంది.
- సచివాలయం నుంచి హిందీ మహా విద్యాలయం, ఉస్మానియా యూనివర్సిటీ, అంబర్‌పేట, మూసారంబాగ్‌ల వైపు వెళ్లే వారికి ప్రయాణ సమయం కలిసి వస్తుంది.
- ప్రస్తుతం ట్రాఫిక్ సిగ్నళ్లున్న ఇందిరా పార్కు, అశోక్‌నగర్, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ వద్ద ఎక్కడా ఆగకుండా సిగ్నల్ ఫ్రీగా వెళ్లిపోవచ్చు.

స్టీల్‌తో నిర్మాణం

నగరీకరణ, ట్రాఫిక్ ఇబ్బందుల దృష్ట్యా నిర్మాణ సమయం తగ్గించేందుకు స్టీల్‌తో నిర్మించారు. ఖర్చు దాదాపు 30 శాతం అధికమైనప్పటికీ, 40 శాతం మేర సమయం తగ్గుతుండటంతో ట్రాఫిక్ సమస్యలున్న ప్రాంతాల్లో స్టీల్‌బ్రిడ్జిలు నిర్మిస్తున్నారు. హౌరా- కోల్‌కత్తా నగరాలను కలుపుతూ హుగ్లీ నదిమీద నిర్మించిన పొడవైన హౌరాబ్రిడ్జి స్టీలు బ్రిడ్జేనని అధికారులు తెలిపారు.

రెండు కొత్త రూట్‌లలో సిటీ బస్సులు

సాక్షి, సిటీబ్యూరో: ఎల్బీనగర్, నాగోల్, ఉప్పల్ క్రాస్‌రోడ్స్ తదితర ప్రాంతాల నుంచి వివిధ మార్గాల్లో రాకపోకలు సాగించే ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కొత్తగా రెండు రూట్‌లను అందుబాటులోకి తెచ్చినట్లు ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ ఈడీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ నెల 7 నుంచి ఈ సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. ఈ మేరకు ఎల్బీనగర్ నుంచి కాచిగూడ వరకు (90 ఎల్/కే) రూట్‌లో 4 ఆర్డినరీ బస్సులను నడుపుతారు. ఈ బస్సులు నాగోల్, ఉప్పల్ క్రాస్‌రోడ్స్, తార్నాక, విద్యానగర్, శంకర్‌మఠ్, ఫీవర్ హాస్పిటల్ మీదుగా ప్రతి 30 నిమిషాలకు ఒకటి చొప్పున నడుస్తాయి. ఎల్బీనగర్ నుంచి మొదటి బస్సు ఉదయం 6.15 గంటలకు బయలుదేరుతుంది. చివరి బస్సు సాయంత్రం 7.40 గంటలకు బయలుదేరుతుంది. కాచిగూడ నుంచి మొదటి బస్సు ఉదయం 7.20 గంటలకు, చివరి బస్సు 8.40 గంటలకు బయలుదేరుతుంది.మిధానీ/బడంగ్‌పేట్ నుంచి ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్ వరకు (90 బీ/ఈ) మరో కొత్త రూట్‌లో 4 మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులను ప్రవేశపెట్టనున్నారు. ఈ బస్సులు ఎల్బీనగర్, నాగోల్, ఉప్పల్, తార్నాక, లాలాపేట్, ఈసీఐఎల్ మీదుగా నడుస్తాయి. బడంగ్‌పేట్‌లో మొదటి బస్సు ఉదయం 6.10గంటలకు, చివరి బస్సు సాయంత్రం 7.30 గంటలకు బయలుదేరుతాయి. ఈసీఐఎల్ నుంచి మొదటి బస్సు 7.50 గంటలకు, చివరి బస్సు రాత్రి 9.15 గంటలకు బయలుదేరుతాయి.

ఎస్సార్‌డీపీ పనుల్లో పురోగతి వచ్చే ఏడాదిలోగా పూర్తి

సాక్షి, సిటీబ్యూరో: గ్రేటర్ నగరంలో ఎస్సార్‌డీపీ కింద చేపట్టి, పురోగతిలో ఉన్న పనుల్ని వచ్చే సంవత్సరం (2024)లోగా పూర్తి చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. శాసనమండలిలో ఎమ్మెల్సీలు నవీన్‌కుమార్, ఎంఎస్ ప్రభాకర్‌రావు ఎస్సార్‌డీపీ తదితర పనులకు సంబంధించి అడిగిన ప్రశ్నలకు లిఖితపూర్వకంగా సమాధానాలిచ్చారు. సమాధానాల్లో ఎస్సార్‌డీపీ కింద జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, ఆర్అండ్‌బీ, ఎన్‌హెచ్, ఎన్‌హెచ్ఏఐల ద్వారా పనులు చేపట్టినట్లు ప్రభుత్వం పేర్కొంది. పురోగతిలో ఉన్న ఇందిరాపార్కు- వీఎస్టీ ఫ్లైఓవర్, బైరామల్‌గూడ వద్ద రెండు లూప్‌లు, రెండో లెవల్ ఫ్లై ఓవర్, ఫలక్‌నుమా ఆర్ఓబీ, శాస్త్రిపురం ఆర్ఓబీ, నల్లగొండ క్రాస్‌రోడ్స్- ఒవైసీ జంక్షన్ ఫ్లైఓవర్, శిల్ప లేఅవుట్- గచ్చిబౌలి జంక్షన్ స్టేజ్-2, ఆరాంఘర్- జూపార్క్ ఫ్లై ఓవర్, ఉప్పల్ ఫ్లై ఓవర్ పనులు అన్నీ 2024 డిసెంబర్‌లోగా పూర్తి కానున్నట్లు తెలిపింది. ఎస్సార్‌డీపీ మొదటి దశ కింద రూ.8052.92 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టినట్లు పేర్కొంది. భూసేకరణలతో కలిపి ఇప్పటి వరకు రూ. 7028.17 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించింది. హెచ్ఆర్‌డీసీఎల్ ద్వారా చేపట్టిన లింక్‌రోడ్ల పనుల వివరాలు కూడా తెలిపింది. పాతబస్తీలోనూ రోడ్ల నిర్వహణ, విస్తరణ, ఎస్సార్‌డీపీ, చార్మినార్ పాదచారుల పథకం కింద పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్సీలు మీర్జా రియాజుల్ హసన్ ఎఫెండీ, మీర్జా రహ్మత్‌బేగ్‌లు అడిగిన ప్రశ్నలకు లిఖితపూర్వక సమాధానాలు ఇచ్చింది.

ఫోన్ ఇవ్వకండి.. పారిపోతారు!

హిమాయత్‌నగర్: 'ఫోన్‌లో బ్యాలెన్స్ అయిపోయిందని అడిగిన వారికి మీరెవరైనా ఫోన్ ఇస్తున్నా? తస్మాత్ జాగ్రత్త!' మీ ఫోన్ వారి చేతిలోకి వెళ్లిన వెంటనే క్షణాల్లో అక్కడి నుంచి పరారైపోతారు. ఇలా రెండు రోజుల వ్యవధిలో నారాయణగూడ పోలీసుస్టేషన్ పరిధిలో రెండు ఘటనలు చోటు చేసుకోగా.. ఓ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. హిమాయత్‌నగర్ స్ట్రీట్‌నంబర్-12లోని ఓ హాస్టల్లో ఉంటున్న విద్యార్థి ఇనిస్టిట్యూషన్‌కు వెళ్తుండగా ఇద్దరు యువకులు బైక్‌పై వచ్చి రోడ్డుపై అడ్డగించారు. 'ఫోన్‌లో బ్యాలెన్స్ లేదు అర్జంట్‌గా ఓ కాల్ చేసుకోవాలి కొంచెం మీ ఫోన్ ఇస్తావా అని అడిగారు. రెండు నిమిషాలకు హాట్‌స్పాట్ ఇవ్వు రీచార్జ్ చేసుకుంటాం అన్నారు. అర్జంట్ అన్నారు కదా అని విద్యార్థి హాట్‌స్పాట్ ఆన్ చేశాడు. హాట్‌స్పాట్‌ను స్కాన్ చేసుకుంటామంటూ మొబైల్ చేతికి తీసుకున్నారు. అంతే.. క్షణాల్లో బైక్ రేజ్ చేసి అక్కడ నుంచి పరారయ్యారు. దీనిపై విద్యార్థి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరో ఘటనలో నారాయణగూడ బస్టాప్ వద్ద శనివారం ఓ కాల్ చేసుకుంటా అన్నా ఫోన్ ఇవ్వవా ప్లీజ్ అంటూ అక్కడే ఉన్న గణేష్ అనే వ్యక్తిని కోరారు. దీంతో గణేష్ ఫోన్ చేతికి ఇవ్వగా.. ఆ ఫోన్‌తో అక్కడ నుంచి ఇద్దరు యువకులు తాజ్‌మహల్ హోటల్ వైపు పరారయ్యారు. వెంబడించిన గణేష్ వారిని 'శ్వాస' హాస్పిటల్ దగ్గర పట్టుకున్నాడు. అక్కడే ఉన్న ఓ వ్యక్తి ఆ ఇద్దరికీ దేహశుద్ధి చేశారు. ఇలా ఈ రెండు ఘటనలతో.. ఎవరికైనా ఫోన్ ఇవ్వాలంటే ఆలోచించాల్సిన పరిస్థితి రావడం గమనార్హం.



చదువులకు చేయూతనిద్దాం



పేద విద్యార్థుల చదువులకు చేయూతనివ్వాలని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం అంబర్‌పేట సీపీఎల్ ప్రభుత్వ పాఠశాలలో భారత సేవాశ్రమ్ సంఘ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆయన నోట్ పుస్తకాలను అందజేశారు. – అంబర్‌పేట

గూడు కట్టిన 'కరుణ'



పేదింటికి పెన్నిధిలా మారారు ఆయన. తనకొచ్చిన కష్టాన్ని వివరించేందుకు వచ్చిన దీనురాలికి సాయం అందించి తోడుగా నిలిచారు ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి. వివరాలు ఇలా ఉన్నాయి.. బంజారాహిల్స్ రోడ్ నంబర్- 10లో నివసించే 70 ఏళ్ల ఉన్నిసా బేగం భర్త మూడు దశాబ్దాల క్రితం మృతి చెందారు. ఇద్దరు కుమార్తెలకు వివాహాలయ్యాయి. తాను ఉంటున్న ఇంటిని ఉన్నిసా బేగం దాచుకున్న డబ్బుతో గత ఏడాది బాగు చేయించుకుంది. ఇటీవల కురిసిన వర్షాలతో ఇల్లు ఉరుస్తుండటంతో.. మేస్త్రీ సరిగా రిపేరు చేయలేదని ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. వృద్ధురాలి బాధను విన్న ఎస్ఐ కరుణాకర్ రెడ్డి నేరుగా ఆమె ఇంటికి వెళ్లి పరిశీలించారు. ఇంటికి అవసరమైన కొత్త సిమెంట్ రేకులను తన సొంత డబ్బుతో అందించారు. ఎస్ఐ ఔదార్యాన్ని స్థానికులు అభినందించారు. – బంజారాహిల్స్

అమ్మకం ప్రకటన - సహిత - ఇ-వేలం

భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ
ఆర్థిక సేవల శాఖ
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2 హైదరాబాద్ వద్ద

1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్-500001. ఫోన్: 040-24756467

RP No.734/2020 తేది: 03.08.2023

రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టు బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్, 1993తో చదువబడే ఆదాయపన్ను చట్టం 1961కి రెండవ షెడ్యూలులోని రూల్స్ 38, 52(2) క్రింద అమ్మకం ప్రకటన

(CH1) ఇండియన్ బ్యాంక్, కల్యాణ్‌నగర్ బ్రాంచ్, రాజీవ్‌నగర్ క్రాస్‌రోడ్స్, యూసుఫ్‌గూడ, హైదరాబాద్. ...సర్టిఫికెట్ హోల్డర్

(CD1) శ్రీ అర్షద్ అయూబ్ తండ్రి మహ్మద్ శంషుద్దీన్, నివాసం: 8-3-228/678/1388, శ్రీరామ్‌నగర్, యూసుఫ్‌గూడ, హైదరాబాద్.

(CD2) శ్రీ మహ్మద్ ముజాయద్ అలీ, నివాసం: 8-3-228/678/1388, శ్రీరామ్‌నగర్, యూసుఫ్‌గూడ, హైదరాబాద్. ...సర్టిఫికెట్ హోల్డర్

రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టు బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్, 1993లోని సెక్షన్ 19(22) క్రింద గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-II, హైదరాబాద్ వారిచే RP No.734/2020 తేది 17.09.2020 గల రికవరీ సర్టిఫికెట్ జారీచేయబడింది.

ఆదాయపన్ను చట్టం, 1961కి రెండవ మరియు మూడవ షెడ్యూల్స్ మరియు పైన తెలిపిన రికవరీ సర్టిఫికెట్‌లో నిర్దేశించిన రూ.2434143.25 (ఇరవైనాలుగు లక్షల ముప్పైనాలుగు వేల నూట నలభైమూడు రూపాయల ఇరవైఐదు పైసలు మాత్రమే)తో పాటు వడ్డీ మరియు వ్యయాలు మొదలైనవాటిని సర్టిఫికెట్ డెటార్స్ నుంచి రాబట్టుకొనుటకు దిగువ సంతకందారు RP No.734 of 2020 లో రికవరీ ప్రొసీడింగ్స్ చేపట్టారు మరియు రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు దిగువ జతచేసిన షెడ్యూల్‌లో పేర్కొన్న తనఖాపెట్టిన/ అటాచ్‌చేసిన ఆస్తి అమ్మకానికి దిగువ సంతకందారు ఆదేశించారు మరియు 14.09.2023న (అమ్మకానికి నిర్ణయించిన తేది) మొత్తం రూ.2434143.25 (ఇరవైనాలుగు లక్షల ముప్పైనాలుగు వేల నూట నలభైమూడు రూపాయల ఇరవైఐదు పైసలు మాత్రమే) ప్లస్ రికవరీ సర్టిఫికెట్ తేదీ నుండి ఆదేశించిన విధంగా వడ్డీ ప్లస్ వ్యయం శ్రీ అర్షద్ అయూబ్ మరియు మరొకరి నుండి బకాయిగా ఉంటాయి.

వాయిదాకు సంబంధించి ఏదేని ఆదేశం లేనట్లయితే, సదరు ఆస్తి 14.09.2023న ఇ-వేలం ద్వారా విక్రయించబడునని మరియు సర్వీస్ ప్రొవైడర్ "మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్, సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ పి. ధరణీకృష్ణ & సంప్రదించవలసిన నం.9948182222, మెయిల్ ఐడి: Telangana@c1india.com, వెబ్‌సైట్: https://www.bankeauction.com ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా బిడ్డింగ్ నిర్వహించబడునని ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. మరిన్ని వివరాల కోసం సంప్రదించండి: విస్ వెండిపల్లి కావ్య (సీనియర్ మేనేజర్/ బ్రాంచ్ మేనేజర్), ఇండియన్ బ్యాంక్, కల్యాణ్‌నగర్ బ్రాంచ్, యూసుఫ్‌గూడ పోస్ట్, హైదరాబాద్, పిన్‌కోడ్ - 500045, మొబైల్: 9490164291, మెయిల్ ఐడి: kalyannagar@indianbank.co.in. షెడ్యూలు ఆస్తి విచారణ, తనిఖీ కోసం, వేలం అమ్మకం క్రింద ఉన్న టైటిల్ డీడ్స్ కాపీలు మరియు ఇటీవలి ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికెట్‌ను తగినంత జాగ్రత్తగా చదువుకోవలెను మరియు ఆస్తి టైటిల్ గురించి తమంతటతాము సంతృప్తి చెందవలెను.

నియమ నిబంధనలు

1. షెడ్యూల్‌లో తెలిపిన విధంగా స్థిరాస్తి అమ్మకం ఉంటుంది.
2. ఆస్తి రూ.36,00,000/- రిజర్వు ధర కంటే తక్కువగా విక్రయించబడదు.
3. ఆస్తి ప్రకారం 14.09.2023న ఉ.11.00 గం. నుండి ఉ.11:30 గం.వరకు వేలానికి ఉంచబడును.
4. ఈ అమ్మకానికి సంబంధించి ఏదేని విధి నిర్వహిస్తున్న ఏ అధికారి లేదా ఏ ఇతర వ్యక్తి అమ్మబడే ఆస్తికి సంబంధించి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా బిడ్డు వేయకూడదు, ఏదేని ప్రయోజనం పొందకూడదు లేదా పొందేందుకు ప్రయత్నించరాదు. ఆదాయపన్ను చట్టం 1961కి రెండవ షెడ్యూల్‌లో నిర్దేశపరిచిన నిబంధనలకు మరియు ఆదాయ పన్ను సర్టిఫికెట్ ప్రొసీడింగ్స్ రూల్స్ 1962, అందులో చేయబడిన రూల్స్‌కు లోబడి అమ్మకం ఉంటుంది.
5. బిడ్డర్లు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనేందుకు తమ బిడ్లు దాఖలు చేసేముందు వేలం అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనలు, విధానం, దరఖాస్తు ఫారం మొదలైనవాటి కోసం వెబ్‌సైట్: https://www.bankeauctions.com చూడవలసిందిగా సూచించబడుచున్నారు.
6. జతపరచిన షెడ్యూల్‌లో పేర్కొన్న వివరాలు దిగువ సంతకందారుకు తెలిసిన సమాచారం మేరకు తెలియజేయబడినవి అయితే ఈ ప్రకటనలో ఏదేని పొరపాటు, తప్పుడు స్టేట్‌మెంట్ లేదా వదిలివేయుటకు దిగువ సంతకందారు జవాబుదారీ కాదు.
7. అత్యధిక బిడ్డరు ఆస్తి కొనుగోలుదారుగా ప్రకటించబడతారు అయితే అతను ఎల్లప్పుడూ బిడ్డు వేయడానికి న్యాయపరంగా అర్హత కలిగి ఉండాలి మరియు అయితే తదుపరి అతనిచే బిడ్డు చేయబడే మొత్తం రిజర్వు ధర కంటే తక్కువగా ఉండరాదు. ఆఫరు చేసిన ధర తగినంతగా లేదని స్పష్టంగా కనిపించినప్పుడు అవిధంగా చేసేందుకు ఆమోదయోగ్యంకాని సందర్భంలో అత్యధిక బిడ్ అంగీకారాన్ని తిరస్కరించడం దిగువ సంతకందారు విచక్షణ మేరకు ఉంటుంది.
8. బిడ్డరు రిజర్వు ధరలో 10% మేరకు బయానాను ఖాతా నం.465722788, ఖాతా పేరు: IB జోనల్ ఆఫీస్ మరియు IFSC Code: IDIB000H008లో జమకు RTGS/NEFT/ Funds Transfer ద్వారా గాని లేదా "Registrar, DRT-2, Hyderabad" పేరున డిమాండ్ డ్రాఫ్/ పేఆర్డర్ ద్వారా గాని 11.09.2023లోగా డిపాజిట్ చేయాలి.
9. సఫలీకృత బిడ్డరు పాట కొట్టివేయబడిన వెంటనే 10% బయానా మొత్తాన్ని సర్దుబాటు చేసిన తర్వాత కొనుగోలు ప్రతిఫలంలో 25% మరుసటి పనిరోజున అంటే మ.3.00 గం.లోగా పైన పేరా 8లో పేర్కొన్న వివరాల ప్రకారం సదరు ఖాతాలో చెల్లించాలి. ఒకవేళ మరుసటి పనిరోజు సెలవుదినం లేదా ఆదివారం అయినట్లయితే, ఆ మరుసటి పనిరోజున చెల్లించాలి. కొనుగోలు ప్రతిఫలంలో మిగతా 75% వేలం తేదీ నుంచి 15 రోజులలోగా చెల్లించాలి.
10. పైన తెలిపినదానికి అదనంగా, కొనుగోలుదారు పౌండేజ్ ఫీజు రూ.1000/- వరకు 2% వంతున "Registrar, DRT-2, Hyderabad" వద్ద మరియు సదరు మొత్తం రూ.1000/- కంటే అధికంగా ఉంటే 1% వంతున "Registrar, DRT-2, Hyderabad" పేరున డి.డి. ద్వారా డిపాజిట్ కూడా చేయాలి.
11. నిర్దిష్ట వ్యవధిలోగా చెల్లింపు చేయడంలో విఫలమైతే, అమ్మకం ఖర్చులను భరించిన తర్వాత డిపాజిట్‌ను దిగువ సంతకందారు తగిన విధంగా ఉందని భావిస్తే, ప్రభుత్వానికి స్వాధీనం చేస్తారు మరియు డిఫాల్టింగ్ కొనుగోలుదారు ఆస్తికి లేదా ఆ తర్వాత విక్రయించబడే దానికోసం మొత్తంలో ఏదేని భాగానికి అన్ని క్లెయిమ్‌లను కోల్పోతారు. అమ్మకం యొక్క తాజా ప్రకటన జారీ చేసిన తరువాత ఆస్తి తిరిగి విక్రయించబడుతుంది.
12. ఆస్తి కోసం బిడ్డింగ్ చేసే కొనుగోలుదారు అమలులో ఉన్న వర్తించే చట్టాలకు కట్టుబడి ఉన్నట్లుగా రూఢీ చేసుకోవాలి. ఆస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" స్థితిలో విక్రయించబడును. బిడ్డర్లు ఆస్తికి సంబంధించి యాజమాన్యత, తాకట్టు రుణభారాలు, చార్జీలు లేదా పన్నులు మొదలైన టువంటి చట్టబద్ధమైన బకాయిల గురించి తమ స్వంత విచారణలు జరుపుకోవలెను. బిడ్డర్లు బిడ్లు దాఖలు చేసేముందు తాము తగినంత జాగ్రత్తగా పరిశీలించి దాఖలు చేశారని భావించబడుతుంది.
13. ఆస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన" విక్రయించబడుచున్నది.
14. ఏ కారణం తెలుపకుండానే బిడ్లు సహేతుకంగా లేవని కనుగొనబడితే ఏదేని లేదా అన్ని బిడ్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు లేదా ఎప్పుడైనా వేలం వాయిదా వేయు హక్కు దిగువ సంతకందారుకు కలదు.

అమ్మకానికి ఉంచిన స్థిరాస్తుల వివరణ

హైదరాబాద్, యూసుఫ్‌గూడ, రాజీవ్‌నగర్ వద్దగల సర్వే నం.128/2, 128/3 మరియు 145/7లోని ప్లాట్ నం.136లో 725 చదరపు గజాల విస్తీర్ణం మొత్తం భూమిలో 30 చదరపు గజాల అవిభాజ్య వాటా భూమితో పాటు కామన్ ఏరియాలు సహా 890 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో MCH నం.8-3-168/ఇ/2/136/02 కలిగిన 890 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో "శ్రీ అనూష రెసిడెన్సీ" భవనంలో 5వ అంతస్తులోని ఫ్లాట్ నం.502 యావత్తు. సరిహద్దులు:- ఉత్తరం: ఖాళీ, తూర్పు: ఖాళీ, దక్షిణం: ఫ్లాట్ నం.503, పశ్చిమం: లాబీ, లిఫ్టు మరియు ఫ్లాట్ నం.501

వేలం వివరాలు

వేలం తేది	బిడ్ దాఖలుకు చివరి తేది	వేలం సమయం	రిజర్వు ధర	10% బయానా మొత్తం	బిడ్ పెంపుదల మొత్తం
14.09.2023	11.09.2023	ఉ.11:00 గం. నుండి ఉ.11:30 గం.	రూ. 36,00,000/-	రూ. 3,60,000/-	రూ. 50,000/-

నాచే స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క సీల్‌తో 3 ఆగస్టు, 2023న ఇవ్వబడింది.

(ప్రశాంత్ కంక్రానియ)
రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2, హైదరాబాద్-500001

మడుపురాం పుస్తకావిష్కరణ

నాంపల్లి: ఆంధ్రాబ్యాంకు విశ్రాంత అధికారి మడుపు రాంచందర్ రచించిన 'మడుపురాం'పుస్తకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి శనివారం ఏసీగార్డ్స్‌లో ఆవిష్కరించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank of India

స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హైదరాబాద్
3వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, సుల్తాన్‌బజార్, కోఠి, హైదరాబాద్-500095.
ఇ-మెయిల్: ubin0812048@unionbankofindia.bank
టెలి నం: 040-24683303, 24683305, 24683310, 24683315, 24683316, మొబైల్: 9982011143

మెగా ఇ-వేలం
స్థిరాస్తుల అమ్మకం కోసం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6)కు నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/చార్జి చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా /భౌతికంగా స్వాధీనతలోకి తీసుకోబడినదని అది దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు గ్యారంటార్ల నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బకాయి ఉన్న దిగువ తెలిపిన మొత్తం రాబట్టుకొనేందుకు దిగువ తెలిపిన తేదీన ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అ విధంగానే మరియు ఉన్నది ఉన్నట్లుగా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీతలకు మరియు గ్యారంటార్లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. రిజర్వు ధర మరియు బయానా మరియు బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం కూడా దిగువ తెలియజేయబడినవి.

ఇ-వేలం తేది మరియు సమయం: 24.08.2023 ఉ.11.00 గం. నుండి సా.04.00 గం. వరకు
(10 నిమిషాల అపరిమిత ఆటోమెటిక్ పొడిగింపులతో)

రుణగ్రహీత: మెసర్స్ హరిత ఫెర్టిలైజర్స్ లిమిటెడ్, గ్యారంటార్లు: 1. శ్రీమతి పోచిమరెడ్డి అరుణ కుమారి, భర్త శ్రీ పి. రవీంద్రనాథ్ రెడ్డి 2. శ్రీ సద్రావుల గంగిరెడ్డి తండ్రి గంగిరెడ్డి 3. శ్రీమతి సువ్యతేజ రాజంరెడ్డి భర్త శ్రీ పి. నరేన్ రామానుజుల రెడ్డి 4. శ్రీ వెన్నపూస రాంరెడ్డి తండ్రి గంగిరెడ్డి 5. శ్రీ పి. నరేన్ రామానుజుల రెడ్డి తండ్రి శ్రీ పి. రవీంద్రనాథ్‌రెడ్డి 6. శ్రీ పోచిమరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి తండ్రి శ్రీ పి. రామానుజుల రెడ్డి 7. శ్రీమతి పి. పద్మావతి భర్త శ్రీ పి. చంద్రప్రతాప్ రెడ్డి. బకాయి మొత్తం: 31.03.2023 నాటికి రూ.47,93,84,665.70 (నలభైఏడు కోట్ల తొంభైమూడు లక్షల ఎనభైనాలుగు వేల ఆరువందల అరవైఐదు రూపాయల డెబ్బై పైసలు మాత్రమే)తో పాటు దానిపై తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు చార్జీలు.

(22.05.2019 తేదీగల డిమాండ్ నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయిలు 22.05.2019 నాటికి రూ.32,00,26,506.18 పైసలు (ముప్పైరెండు కోట్ల ఇరవైఆరు వేల ఐదువందల ఆరురూపాయల పద్దెనిమిది పైసలు మాత్రమే)తో పాటు దానిపై తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు చార్జీలు.

ఆస్తి వివరాలు: ఆస్తి నం.1: ఎ) మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, అంకిరెడ్డిపల్లి గ్రామం వద్ద సర్వే నం.146 (ఎ.2.00 గుంటలు) 147 (ఎ.2.00 గుంటలు) మరియు 148 (ఎ1.05 గుంటలు)లో గల ఎ.5-05 గుంటల విస్తీర్ణం గల భూమి మరియు ఫ్యాక్టరీ భవనం యావత్తు సరిహద్దులు: ఉత్తరం: సర్వే నం.147లోని మీనా మెటల్స్ యొక్క భూమి, దక్షిణం: సర్వే నం.152 మరియు 153లోని భూమి, తూర్పు: సర్వే నం.147 మరియు 148/1లోని అమ్మకందారు భూమి, పశ్చిమం: 30 అ.వెడల్పు రోడ్డు. బి) మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, అంకిరెడ్డిపల్లి గ్రామం వద్ద సర్వే నం.146, 147 మరియు 148లో ఉంచిన హరిత ఫర్టిలైజర్స్‌కు చెందిన ప్లాంట్ అండ్ మెషినరీ. GPS కోఆర్డినేట్స్: 17.548307, 78.692113, స్వాధీనతా రకం: భౌతిక స్వాధీనం, MSTC ఆస్తి ఐడి: UBINHYDSAM5206.

రిజర్వు ధర: రూ.8,57,79,000.00 బయానా: రూ.86,00,000/- బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: రూ.9,00,000/-

ఆస్తి వివరాలు: ఆస్తి నం.2: (i) దామరచర్ల గ్రామం, నల్గొండ జిల్లా-508355 వద్దగల మెసర్స్ హరిత ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (ఆస్తి యజమాని)కి చెందిన ఫ్యాక్టరీ భూమి మరియు భవనం.

A) సర్వే నం.750లో ఎ.0-30 గుంటల విస్తీర్ణం గల భూమిపై నిర్మించిన ఫ్యాక్టరీ, షెడ్ యావత్తు మరియు సరిహద్దులు: ఉత్తరం: చదలవాడ హనుమంతరావుకు చెందిన భూమి, దక్షిణం: మెసర్స్ హరిత ఫెర్టిలైజర్స్ లిమిటెడ్‌కు చెందిన భూమి, తూర్పు: మెసర్స్ హరిత ఫెర్టిలైజర్స్ లిమిటెడ్‌కు చెందిన భూమి, పశ్చిమం: సర్వే నం.761లోని భూమి.

B) సర్వే నం.737, 739, 741, 742, 743 మరియు 744లోని ఎ.14-1/2 గుంటల విస్తీర్ణం గల భూమిపై నిర్మించిన ఫ్యాక్టరీ, షెడ్ యావత్తు మరియు సరిహద్దులు: ఉత్తరం: భూరెడ్డి సైదిరెడ్డి Ch. రాహుల్‌రెడ్డి యొక్క సర్వే నం.745, 744 మరియు 746 మరియు మా సాయి ఫెర్టిలైజర్స్ ఇండియా లిమిటెడ్ యొక్క సర్వే నం.738లోని 40 అ.రోడ్డు. దక్షిణం: వజీరాబాద్ శివారు, ఇండియా సిమెంట్స్ భూమి మరియు ఎస్. సైదిరెడ్డి యొక్క సర్వే నం.742, తూర్పు: Ch. రాహుల్‌రెడ్డి యొక్క సర్వే నం.737, Ch. వెంకటరమణా రెడ్డి యొక్క సర్వే నం.739 మరియు కె.సదాశివయ్య యొక్క సర్వే నం.740, పశ్చిమం: మా సాయి ఫెర్టిలైజర్స్ ఇండియా లిమిటెడ్ యొక్క సర్వే నం.752, 754, భూరెడ్డి, సైదిరెడ్డి యొక్క సర్వే నం.746 మరియు ఎస్. సైదిరెడ్డి యొక్క సర్వే నం.742

C) సర్వే నం.757, 750, 754, 753, 752, 751 మరియు 745లోని ఎ.11-30 1/2 గుంటల విస్తీర్ణం గల భూమిపై నిర్మించిన ఫ్యాక్టరీ, షెడ్ యావత్తు మరియు సరిహద్దులు: ఉత్తరం: సర్వే నం. 761 (ప్రభుత్వ భూమి), చదలవాడ హనుమంతరావు సర్వే నం.750 మరియు అనిరెడ్డి జనిరెడ్డి సర్వే నం.751, 745, దక్షిణం: మా సాయి ఫెర్టిలైజర్స్ ఇండియా లిమిటెడ్ యొక్క సర్వే నం.757 మరియు వజీరాబాద్ శివారు మరియు ఇండియా సిమెంట్ భూమి, తూర్పు: మా సాయి ఫెర్టిలైజర్స్ ఇండియా లిమిటెడ్ యొక్క సర్వే నం.743, 744 మరియు వజీరాబాద్ శివారు మరియు ఇండియా సిమెంట్ భూమి, పశ్చిమం: మా సాయి ఫెర్టిలైజర్స్ ఇండియా లిమిటెడ్ యొక్క సర్వే నం.754, 753

D) సర్వే నం.756, 757, 754, 753, 752, 744, 742, 739 మరియు 737లోని ఎ.12-17 గుంటల విస్తీర్ణం గల భూమిపై నిర్మించిన ఫ్యాక్టరీ, షెడ్ యావత్తు మరియు సరిహద్దులు: ఉత్తరం: సర్వే నం.757 మరియు 750లోని జి. సాంబయ్య భూమి, దక్షిణం: వజీరాబాద్ శివారు, ఇండియా సిమెంట్ మరియు సైదిరెడ్డికి చెందిన భూమి, తూర్పు: సర్వే నం.753, 754లోని మా సాయి ఫెర్టిలైజర్స్ ఇండియా లిమిటెడ్‌కు చెందిన భూమి, పశ్చిమం: 30 అ. రోడ్డు (దామరచర్ల నుండి విష్ణుపురం వరకు రైల్వే స్టేషన్‌కు వెళ్లే రోడ్డు)

(ii) మెసర్స్ హరిత ఫెర్టిలైజర్స్ లిమిటెడ్‌కు చెందిన దామరచర్ల గ్రామం మరియు మండలం, నల్గొండ -508355లోని సర్వే నం.756, 757, 754 మరియు 753లోని ప్లాంట్ అండ్ మెషినరీ. GPS కోఆర్డినేట్స్: 16.71445 79.63935, స్వాధీనత రకం: నిర్మాణాత్మక స్వాధీనం, MSTC ఆస్తి ఐడి: UBINHYDSAM5206A.

రిజర్వు ధర: రూ. 12,28,66,000.00 బయానా: రూ. 1,23,00,000.00 బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం రూ. 12,50,000/-

బయానా దాఖలుకు చివరి తేది: ఇ-వేలం ప్రారంభ సమయంలో లేదా అంతకంటే ముందుగా
రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కోసం దిగువ తెలిపిన సైట్స్ చూడండి:
రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన విచారణలకోసం ibapiop@mstcecommerce.comకు ఇ-మెయిల్ చేయండి.
బయానా చెల్లింపు/ రిఫండ్‌కు సంబంధించిన విచారణల కోసం ibapifin@mstcecommerce.comకు ఇ-మెయిల్ చేయండి.
రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కోసం దర్శించండి https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp మరియు "Buyer Guide for Login and Registration" క్లిక్ చేయండి.

ఇ-వేలం తేది మరియు సమయం: 24.08.2023న ఉ.11.00 గం. నుండి సా.04.00 గం. వరకు
(10 నిమిషాల అపరిమిత ఆటోమెటిక్ పొడిగింపులతో)

తేది: 05-08-2023, ప్రదేశం: హైదరాబాద్ — చీఫ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి, SAM బ్రాంచ్, హైదరాబాద్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ముగిసిన పోలీసు బ్రాస్ బ్యాండ్ అండ్ బిగిలర్ శిక్షణ



బండ్లగూడ: తెలంగాణ పోలీస్ అకాడమీలోని రాణిరుద్రమదేవి సమావేశ మందిరంలో పోలీసు బ్రాస్‌బ్యాండ్ అండ్ బిగిలర్ 4 నెలల ఇండక్షన్ ట్రెనింగ్ ముగింపు సమావేశం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా అకాడమీ డైరెక్టర్ సందీప్‌శాండిల్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు శిక్షణకు, రిపబ్లిక్ డే, స్వాతంత్ర్య దినోత్సవం, ఇతర అధికారిక ఉత్సవాలకు పోలీస బ్రాస్ బ్యాండ్ ఎంతో ముఖ్యమైందని అన్నారు. తెలంగాణ పోలీస్ బ్యాండ్ ఇతర పోలీసు బ్యాండ్స్ కంటే కూడా ఎంతో పేరుగాంచిందన్నారు. ఈ 19 మంది బ్రాస్‌బ్యాండ్ టీంకు కోర్సు డైరెక్టర్‌గా వ్యవహరించిన అసిస్టెంట్ డైరెక్టర్ భూపాల్, కోర్సు కోఆర్డినేటర్ కృష్ణను అభినందించారు.

SOUTH INDIAN Bank

ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ : రీజనల్ ఆఫీస్, హైదరాబాద్
నం.157/6, మొదటి అంతస్తు, CHAI కాంప్లెక్స్, స్టాఫ్ రోడ్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సిఖ్ విలేజ్, డైమండ్ పాయింట్, సికింద్రాబాద్-500 009

అనుబంధం-IV-A [రూల్ 8 (6)కు నిబంధనలు చూడండి]

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం వేలం అమ్మకం ప్రకటన.

ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, బంజారాహిల్స్ బ్రాంచ్‌కు తనఖాపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులు ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, రీజనల్ ఆఫీస్, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారిచే 27.12.2021న భౌతికంగా స్వాధీనం చేసుకోబడినవని అవి రుణగ్రహీతలు శ్రీ ప్రశాంత్ సాబూ మరియు శ్రీమతి దివ్య సాబూ, నివాసం.3-5-141/2, రామ్‌కోటి, ఇసామియాబజార్ (ఇడెన్‌బాగ్), నాంపల్లి, హైదరాబాద్ పిన్‌కోడ్ -500001 వారి నుండి ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, బంజారాహిల్స్ బ్రాంచ్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం: 31.07.2023 నాటికి మొత్తం రూ.99,37,737.60 (తొంభై తొమ్మిది లక్షల ముప్పై ఏడు వేల ఏడు వందల ముప్పై ఏడు రూపాయల అరవై పైసలు మాత్రమే)లను రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏముంటే అదే" ప్రాతిపదికన 29.08.2023న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీతలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

అమ్మకానికి ఉంచిన ఆస్తుల కోసం రిజర్వు ధర మరియు బయానా దిగువ తెలుపబడినవి:

ఆస్తి వివరణ/ ఆస్తి యజమాని పేరు	రిజర్వు ధర/ బయానా (EMD)
కాప్రా SRO వద్ద సేల్ డీడ్ నం. 4173/2017 తేది: 03-10-2017లో మరింత పూర్తిగా వివరించబడి శ్రీ ప్రశాంత్ సాబూ పేరున కలిగి ఉంది. రంగారెడ్డి జిల్లా, కాప్రా సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా, కీసర (ప్రస్తుతం కాప్రా) మండలం, కాప్రా గ్రామం వద్ద గల దానిపై నిర్మించిన ఇ.నం.9-157 డూప్లెక్స్ ఇల్లు కలిగిన భవనంతో పాటు సర్వే నం.459/పార్ట్ మరియు 460/పార్ట్ పరిధిలో ఉన్న ప్లాట్ నం.43, 43/A, 43B, 43/C, & 43/D, యూనిట్ నం.12 కలిగిన 1966 చ.గజాలలో 162 చ.గజాల విస్తీర్ణం గల నివాస భూమి. మరియు మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 30 అ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: 40అ.ల వెడల్పు రోడ్డు, పశ్చిమం: పొరుగువారి భూమి, యూనిట్ సరిహద్దులు: ఉత్తరం: యూనిట్ 11, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: 40 అ.ల వెడల్పు రోడ్డు, పశ్చిమం: యూనిట్ 8	రిజర్వు ధర: రూ.1,04,77,000/- (ఒక కోటి నాలుగు లక్షల డెబ్బై ఏడు వేల రూపాయలు మాత్రమే) బయానా: రూ. 10,47,700/- (పది లక్షల నలభై ఏడు వేల ఏడు వందల రూపాయలు మాత్రమే)

అమ్మకం తేది మరియు ప్రదేశం: 29.08.2023, ఉ.11.00గం., ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, రీజనల్ ఆఫీస్, హైదరాబాద్ నం.1వ అంతస్తు, CHAI కాంప్లెక్స్, 157/6, స్టాఫ్ రోడ్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సిఖ్ విలేజ్, డైమండ్ పాయింట్, సికింద్రాబాద్-500 009

టెలిఫోన్ నం. 09032778844, 040-2784 8404, 08790564758, 09000297130

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ వెబ్‌సైట్ అంటే www.southindianbank.comలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

తేది: 05.08.2023
ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి (చీఫ్ మేనేజర్)

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Automobiles

VEHICLE FOR SALE

- JCB 3DX XTRA 2 Nos, Model: 11/2021, Good Running Condition, for Price Contact : 9951828399, 9848132279 [H-780947]

Education

- Spring Education SSC & Inter One Sitting, Degree, PG, B.Tech, M.Tech, BA, B.Com, BBA, BCA, Etc. Hyderabad. Ph : 6304274521 [H-780946]
- Admissions for Guidance B.Tech, M.Tech, LLB, Degree, PG, B.Sc, Agree, Nursing GNM, MBA, PhD., Ph: 7013038197 [H-780741]

FREE HANDWRITING -WORKSHOP for (8th, 9th & 10th Students)
Is English Troubling You ?
Join us & Speak English Confidently English Fluency Training
VEGA'S The Centre for English Language
Ph:8008216866

Real Estate

- ఇళ్లు, ఇళ్ల స్థలాలు, వ్యవసాయ, వ్యవసాయేతర భూములు వెంచర్ల కోసం ప్రముఖ సంస్థకు తక్షణం కావలెను. రియల్ ఎస్టేట్ ఏజెంట్లు తక్షణం సంప్ర : 9948801113 [HA-30033]
- We Buy Old DTCP and HMDA Resale Plots in Maheshwaram, Nagaram, Tukkuguda, Shamshabad & Surroundings areas Call: 9908224832 [HA-1747]
- Plots, Villas, Lands / Buy / Sell / Rent, Loans, Prelaunch & Legal Services, Tellapur, Shankarpally, Sangageddy & all Over Hyd. @ Urban Developers Ph: 7013550080 [H-189569]

BUILDING CONSTRUCTION

- ఇల్లు కట్టి ఇవ్వబడును. 100% వాస్తు క్వాలిటీ మెటీరియల్‌తో 20 సం॥ అనుభవం గల ఇంజనీర్లు, మేస్త్రీలు మీ బడ్జెట్‌లో కట్టి ఇవ్వబడును. Ph: 7386082969 [H-189465]

FLAT FOR SALE

- Begumpet Shoper stop back side Ready to move Gated Community 3BHK Flat for Sale, Fully Furnished, 2200 Sft. 3Attached Bathroom, 2 Balcony, 3 Car Parking. Ph: 9703029212 [H-781255]
- New construcrtion 2BHK, 860Sft. 2nd Flrs for Sale @ Ramnagar, Hyd, Opp: Prayer Power Church, Lift, Carpark, Bank Loan. Ph: 9347886782 [HA-2204]
- 3BHK Corner Flat with 2 Car-Parkings for Sale in Gated Community in Pragathi Nagar Ph : 9676914764 [WB-20126]
- Mallapur Near Nacharam, Habsiguda 3BHK Premium Flats for Resale Gated Community Club House, Ready to Occupy Brand New Call: 9502300199. [H-788559]
- Near Kowkur Yapral Sec-bad Ready to Occupy 3BHK Flats Gated Community Club House, Near GHMC Park must See! Call: 8247859501 [H-788558]
- Nagole Bandlaguda Anandnagar Ready to Occupy 3BHK E/F (1650 Sft.) with All Fecilities. Ph: 9059490490, 9908090718. [H-788512]
- Alwal: Super Luxury Brand New 3BHK Flat for sale with all amenities and good Vastu. Home loans available. Ph: 09963383466, 09866883427 [H-781253]
- 2BHK (830 Sft) Ready to Occupy, West Facing 2 Flats Available, 1000 Pillars Constructions, Pragathi Nagar, Kukatpally, Ph: 7386734669, 9666169802 [H-780949]
- Sale Luxury Apartments 2.5 BHK (1450sft.) 3BHK (1575sft). Srinivas Colony, Kukatpally, Ready to Move in. Ph: 8247714102 [H-189562]
- 2 BHK E/F Flat Sai Satya Nilayam 1091 Sft. Furnished Peerzadiguda, Bajaj Electronics Lane, 55L Neg. Ph: 8886444436 [HA-94382]

HOUSE FOR SALE

- వనస్థలిపురం FCI కాలనిలో నార్త్ వెస్ట్ 270 గజాలు, న్యూ డుప్లెక్స్ హౌస్, G+2, 4800 Sft. 3.4Cr. అమ్మకానికి కలదు. సంప్ర: 9849688626. [HA-1730]
- నారపల్లి JRS ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర వీధి నెం-5, వినాయక్‌నగర్ కాలనీ, 197 Sq.yds. ఇండిపెండెంట్ హౌస్ 3బెడ్ రూమ్స్ @ 88 Lkahs. Neg. ఫోన్ : 9705791480, 8341930442 [H-780727]
- 195Sq.Yds G+1 Newly Constructed House (As per Vastu) with 2 Car Parkings for Sale at Hayathnagar, GHMC House Permission. Very Near to NH-65, Besides Sangam Bakes and Cakes. No Brokers Contact: 9951176176. [H-189402]
- 3Bed Duplex House in 220 Square Yards North Face on 60fts. Road at Jalavayuvihar Colony, Kukatpally For Sale. Ph: 7999949999, 9618165049. [HA-433]
- New Duplex House Only 68Lakhs, Gated Cummunity, Devaki Enclave, Thorrur Near Hayathnagar, Opp: Lakshya Intl School, Loan Avbl, G+2 Permission, Ph: 9346928162. [HA-11728]
- Duplex House for Sale at Mythri Nagar Near Srikara Hospital Miyapur 2400Sft. South Face, Contact : 9391083029 [HA-94467]
- Hayathnagar G+3 IDDP. Duplex 3BHK House, 220 Sq. Yds. 6100 Sft. Gym Room, Home Theatre, Furniture & Solar Power, 4Cr. Ph: 9440308020. [H-189401]
- Aadi Homes: Independent Houses and Open Plots for Sale in Adibatla, Thukkuguda & Masheshwaram. Ph: 7331151988, 8555907427. [HA-94480]
- Sai Anurag Colony Bachupally 160, 135, 120yds, G+1 & G+2 Houses for Sale. Ph: 9010915552, 9949711596. [H-780944]
- House for Sale: Kukatpally 2KM from Main Road, G+3 House 80-1 Lakhs Rent, No Mediaters, Contact Genuine Only. Ph: 9849328601. [H-788726]
- New Gated Community 4BHK Villa with Luxury interior for sale, 3200 Sft. E/F, Club House and with Temple, Gym, near all Schools, Price: 8,999 Per Sft. (No.GST) Ph: 9959810444, 9866631690 [HA-469]
- Munaganoor, Hayath Nagar, 404 Sq.Yds P.No. 63 & 64, Sy. No. 64 Indep. House 196Sq.Yds. P.No. 68, Plot For Sale. 100% Vaastu. Contact: 9010219658, 7901091081. [H-781242]

LAND FOR SALE

- యాదగిరిగుట్ట ఆలేరు, భువనగిరి, వంగపల్లి, మోత్కూర్, కొలనుపాక, బచ్చన్నపేట, సిద్దిపేట్, జనగాంలో అమ్మబడును & కొనబడును 1, 2, 5, ల్యాండ్స్. ఫోన్ : 9703156905 [H-189237]
- అతితక్కువ రేట్లు ఫ్రీ రిజిస్ట్రేషన్ HMDA, DTCP YTDA& ఫార్మా లాండ్స్ (టేకు, పండ్ల చెట్లతో) SEZs ORR & RRR దగ్గర రూ. 4L-60L మాత్రమే బ్యాంక్ లోన్ వాయిదాల్లో కలవు. ఫోన్ : 9666235327 [H-189231]
- 2500 Square Yard R. One Zone, In Shankarpally Town Opp PVR Apartments 40 Feet Road, Per Square Yard 62000 Ph: 9347768712, 8008007786. [HA-94472]
- 1 Acre, 1/2, 1/4 Acre Farm Plots for Sale with Club House Facility @ Pharma City - Kandukur - Srisailam Highway. 9849692493, 9063592493 [HA-94466]
- Gandimaissama R1Zone 10600Sq. yds. Commercial Before ORR Highway Face & 10.5 Acres Shadnagar to Pargi Road Sale. Ph:9160617000, 9701062534 [HA-11718]

LEASE / RENT

- Ayuplus Ayurveda Hospital @ Nagole, Fully Equipped Panchakarma Hospital for Lease / Rent. Ph: 8712717937, 9051611709 [H-780948]

PLOT FOR SALE

- @ ఆలేరు-కొలనుపాక జైన్ మందిర్ దగ్గర 100Ft. రోడ్డు, ఆఫర్ రేటు రూ.4299/-కే గజం, అత్యధిక ఆదాయాన్ని ఇచ్చే శ్రీగంధం, పండ్ల చెట్లతో స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర: 9603541641 [HA-11725]
- DTCP Approved "Villa" Open Plots @ యాదాద్రి టెంపుల్, Opp: @ వంగపల్లి Temple నుండి 10ని. ప్రయాణం Hyd to వరంగల్ హైవే కి 5ని. ప్రయాణం, 165 & 225 చ॥గ॥ ప్లాట్లు చ॥గ॥ కేవలం 11,000/- రూ. మాత్రమే, సంప్ర: 9703955585, 9063589482 [HA-189277]
- హైదరాబాద్ లాగా అభివృద్ధి చెందుతున్న యాదాద్రి పుణ్యక్షేత్రం దగ్గరలో మెయిన్ రోడ్డును ఆనుకుని కేవలం రూ. 6లక్షలకే 120 గజాల ప్లాట్లు కలవు. స్వప్నరెడ్డి ఫోన్. 9703930977 [H-189239]
- నారాయణఖేడ్ NIMZ దగ్గరలో 5 లక్షల విలువగల 605గ॥ ఫార్మ్ ల్యాండ్ కేవలం 4లక్షల ఆఫర్ 7 రోజులు పేమెంట్ తో, 50 శ్రీ గంధం మొక్కలతో. ఫోన్ : 9849768476. [H-189275]
- బీబీనగర్ టోల్‌గేట్, గూడూరులో, మెయిన్‌రోడ్, హైవెటచ్చు Plot Size: 40x137, 608 గజాలు, ఈస్ట్ ఫేసింగ్, సంప్ర: 6309771255. [H-189464]
- DTCP LP. No: ప్లాట్లు 100 గజాలు 6,99,000/- చౌటుప్పల్ టోల్ ప్లాజా RRR, సమీపంలో స్పాట్ పేమెంట్ పై 10 గ్రాముల గోల్డ్ ఫ్రీ ఆఫర్ 19 వ తేది వరకు మాత్రమే. ఫోన్ : 7842408719 [HA-9969]
- Johnson's గ్రామర్ స్కూల్ దగ్గర 45x60, 300గ॥ ప్లాట్ అమ్మకానికి కలదు. LRS అప్రూవల్, హబ్సిగూడ మెట్రో నుండి 1 & 1/2 km, న్యూ రాఘవేంద్ర నగర్. ఫోన్ : 9347819814 [H-189235]
- బెంగుళూరు హైవే షాద్‌నగర్ దగ్గర HMDA ప్లాట్స్ & రాజాపూర్ దగ్గర ఫ్రూట్స్ ఫామ్ ల్యాండ్, రిసార్ట్ కలిగిన వెంచర్‌లో 2 మరియు 5గుంటల ప్లాట్స్ కలవు. సంప్ర॥ 9666695886 [G-3094]
- L.B.నగర్‌కి 20km దూరంలో రామోజీ ఫిల్మ్‌సిటీ దగ్గర దేశ్‌ముఖ్ నందు HMDA వెంచర్‌లో వెంటనే ఇల్లు కట్టుకోవడానికి అనువైన ప్లాట్స్ కలవు. డైరెక్ట్ ఓనర్ ప్లాట్స్. సంప్ర: 9346363436 [G-3096]
- గజం కేవలం 2500/- మాత్రమే మీ పెట్టుబడి పదింతలు అయ్యే అద్భుత అవకాశం. సాగర్‌హైవే ఇబ్రహీంపట్నం వద్ద అన్ని డెవలప్‌మెంట్స్‌తో ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 8919577389 [HA-8012]
- అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, కొత్తగూడెం, మల్కాపూర్, తూప్రాన్‌పేట్, పిగ్లిపురం, తారామతిపేట్, చౌటుప్పల్‌లో ఓపెన్ ప్లాట్లు కొనబడును. ఫోన్ : 9700434347 [H-788513]
- 2800గజాలు HMDA, 8000 గజాలు, DTCP, 22 గుంటలు, ఆదిబట్ల TCS దగ్గర ORR ఎగ్జిట్ No.-12, సాగర్ హైవేలో అమ్మకానికి కలవు. ఫోన్ : 9848475375 [H-788509]
- Adibatla Mangapally HMDA Approved Sagar Highway Per Yd. 27000/- (Just 3km From ORR Exit No. 12) Bank Loan Available. Ph: 8247505992 [H-788796]
- Plot For Sale: Keshampet Mandal Ranga Reddy Dist., Telangana Contact Number: 9440150166. [H-796927]
- Manikonda Panchvati Colony East / South Corner 300Sq Yds Plot For Sale Contact 9am to 10pm. Ph: 9246546336. [HA-4252]
- Marvel Creeks Villa Plots Near Shamshabad Metero Connectivity Well Developed Surroundings with in ORR, Spot Registration: Ph: 9347994962. [HA-3324]
- Fortune butterfly city kadthal near to Mucherla pharma city DTCP layout plots 60,40 ft CC Roads (Bank Loan Available) S/Y 7000 To 11500/- Cont. ✆ 9618282731 [B-190724]
- 500/1000Sq. Yds Commercial Plot / Shed For Sale at Sanathnagar Industrial Area. Brokers Execuse. Ph: 7675855508 [H-780735]

REAL ESTATE WANTED

- Old Age Home పెట్టడం కోసం బిల్డింగ్ కావలెను. (Lease or Rent) in Hyd. లో G+2 or G+3 (with Lift సౌకర్యంతో) 6000 Sft. లో No Commercial. ఫోన్ : 9515750369, 8688702568 [H-189507]

REAL ESTATE WANTED

- Hyd లో అర్జెంటుగా కమర్షియల్ హోటల్ కొరకు Min 8రూమ్స్ & Above కలిగిన కమర్షియల్ బిల్డింగ్ కావలెను. (Any Floor ok) ఫోన్ : 8639139473 [H-189512]

TO-LET

- ప్రముఖ హోటల్ కొరకు హైదరాబాద్, సికింద్రాబాద్ అన్ని ఏరియాల రెంట్ లేదా లీజుకు 20,30,40 50 & 100 గజాలు ల్యాండ్ కావలెను ఓనర్స్ & బ్రోకర్స్. ఫోన్ : 9603239548 [HA-5598]
- Commercial 2400 Sft. Space for Office/ Storage, 2nd Floor, Rent Rs. 50,000/- per Month, Near Vanasthalipuram Cross Road, Hyd. Contact: 9703456922 [H-780740]

VILLAS FOR SALE

- New-age design premium villas for sale in Raviryala for just Rs. 1.80 Crores. Contact: +91 7353585358 Sark Projects [HA-94447]

Services

- మీ బంగారం తాకట్టులో ఉండా వడ్డీ చెల్లించ లేకపోతున్నారా తాకట్టులో ఉన్న బంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్ : 7013501541 [H-788602]

ASTROLOGY

- శ్రీదత్తసాయి జ్యోతిష్యపీఠం, ఇండియన్ ఫేమస్ ఆస్ట్రాలజీ మీ రెండు హస్తరేఖలు ముఖలక్షణం, జన్మ తేది, ఫోటో చూసి, మీజీవితసంపూర్ణ భవిష్యత్తు వెంటనే చెప్పబడును, ప్రేమ వివాహం, ఆరోగ్యం, వ్యాపార లాభ నష్టాలు, హబ్సిగూడ St.No.-8.G శాస్త్రి ఫోన్. 8977279272 [H-788514]

BUSINESS SERVICE

- మీ బంగారం మణప్పురం, ముత్తూట్ మరియు ఏ ఇతర ఫైనాన్స్ లో ఉన్నా మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ఫోన్ : 8886456484. [H-189273]
- మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-788740]

BUSINESS OFFER

- ద్వారకా ఎంటర్‌ప్రైజెస్ పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్ : 9310515624, 8800496710 [DA-38443]
- RUTHUPARA PRAWNS. 50 Franchises in Telangana - 2.5L. 50Kg's vacuum packed prawns/ day. Rs. 600/kg pack (peeled, cleaned, ready-to-cook). Rs.60 Margin/ pack. Contact: 8328099433 [WB-19219]

CHITS & DEPOSITS

- కపిల్ చిట్స్‌లో లక్షరూపాయల చిట్ నుండి మొదలుకొని కోటిరుపాయలచిట్స్ వరకు మీకు అందుబాటులో ఉన్నవి. సంప్ర: 9705713305, 7729985080 [HA-2806]
- కమర్షియల్ ప్రాపర్టీలో 36లక్షల పెట్టుబడితో 54,000/-Pm తక్షణ రాబడి ప్రారంభమవుతుంది ఉచిత నిర్వహణతో 9% to 20% & కపిల్ చిట్స్‌లో 1Lkh to 1Cr. వరకు చిట్స్. ఫోన్ : 9505507118 [H-189514]

FOR SALE

- రన్నింగ్‌లో ఉన్న టెంట్‌హౌస్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ఫోన్ : 9014094488 [H-189377]

INSURANCE

- కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్స్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-11726]

INVESTMENTS

- Buy Commercial Property @ 36L/28.5L & Get Monthly 40K/10K Lifetime with Periodical Increase. Ph: 7799195959 [H-189241]

NURSERY

- రైతులకు విజ్ఞప్తి, కాంట్రాక్ట్ ఫార్మింగ్ విధానంలో వెదురు, మలబారు, వేప మొక్కలు ఇవ్వబడును. బైబ్యాక్ అగ్రిమెంట్ ఇవ్వబడును. ఫోన్. 7569047020 [H-189317]

SHOP FOR SALE

- సికింద్రాబాద్ స్టేషన్ రెతిఫైల్ బస్టాప్ ఎదురుగా 2500 చ॥ అడుగుల షాపు అమ్మకం లేదా రెంట్‌కు కలదు, టిఫిన్ సెంటర్/ బైక్ షాప్ /బ్యాంక్ / రెస్టారెంట్ ఏదైనా పెట్టవచ్చు. ఫోన్ : 8885870000, 9000856222. [HA-11724]
- సికింద్రాబాద్, తాజ్‌మహల్ హోటల్ ప్రక్కన న్యూ బిజినెస్ మార్కెట్ ఏరియా ప్యాట్నీ బజార్‌లో, 170చ॥ అడుగుల షాపులు అమ్మకం లేదా రెంట్‌కు కలవు, మొబైల్ షాప్/ మీసేవ/ ఇసేవ/ ట్రావెల్ ఏజెన్సీ / జ్యువలరీ షోరూం/ ఆఫీసులకు అనుకూలం. ఫోన్. 8885870000, 9849123696. [HA-11723]

HEALTH CARE

AYURVEDAM

- లైంగిక సమస్యలతో బాధపడుతున్నారా? అంగస్తంభన లేకపోవడం, ఎక్కువ సేపు చేయలేకపోవడం, టైమింగ్, లావుగా, దృఢంగా, బలంగా ఉండుటకు మూలికా ఔషధం, వయసు పైబడినవారు వాడవచ్చు Ph: 8790531446 [HA-985]

MISSING



SYED MASHKOOR ALAM
Missing From 29/07/20
Age 72 Years
Reward of 25,000/-
Address:Satya Colony Gate No.2, Shaikpet, Hyder
Ph : 9396397802 9934363133

PERSONAL CARE

CHANGE OF NAME

- I, Ajit Kumar Khuntia S/o. Nilamani Khuntia, H.No. 8-1-56, Vittal Land, Old Bowenpally, Sec-bad-500011, TS My Educational Certificate my name mentioned as Ajit Kumar Khuntia in my Aadhar and Pan Card my name is mentioned as Ajit Khuntia. I confirm that both the name i.e. Ajit Kumar Khuntia and Ajit Khuntia same person only. [H-189513]
- I, Praveen Kumar Alle S/o Abishak R/o. Aaddagutta, Loya Nagar, Mareddpally, Secunderabad Changed my name from : Praveen Kumar Alle to Praveen Kumar. [HA-411]

OLD AGE HOME

- శ్రీకాంత్ హోంకేర్: వృద్ధులను, పేషెంట్‌లను, వంట పని చేయుటకు (ఆడ/మగ) ఆయాలు కావలెను. నమ్మకం గల ఆయాలను మీ ఇంటి వద్దకి పంపబడును. సంప్ర: 7780186358, 6304065417. [H-788560]
- త్రివేణి హోంకేర్ వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకోవడానికి వంట, ఇంటి పనికి వర్కర్స్‌ను మీ ఇంటికే పంపబడును. ఫోన్ : 9160900023, 9160900024 [H-189315]
- 18000/-రూ॥కే వంట, ఇంటి పనికి, పిల్లలను, వృద్ధులను, పేషెంట్ని చూసుకోవడానికి కేర్‌టేకర్స్, ఆయాలను మీ ఇంటి వద్దకే 24గం॥, 12గం॥ పనిచేయడానికి పంపబడును (ఫిజియోథెరపి, ఆక్యూప్రెషర్ ఇంటి వద్దకే వచ్చి చేయబడును) ఫోన్. 6309807798, 9121099519 [H-788736]

SECOND SALES

- LED TV, ఫ్రిడ్జ్, AC, ఫర్నిచర్, ల్యాప్‌టాప్, ఫోన్, హోటల్, షాపు, ఆఫీసు, ఇంటి ఫర్నిచర్ మరియు చిలుకూరు, శంషాబాద్, బాలాపూర్, ఉప్పల్ ప్లాట్లు కొత్తపేట 2BHK ఫ్లాట్ అమ్మబడును. ఫోన్ : 9963873279. [HA-2804]

TOURS & TRAVELS

- 28/9 శ్రీలంక యాత్ర 6రో॥, 28/10 రామేశ్వరం యాత్ర 10రో॥, 29/10/ సోమనాథ్, ఉజ్జయినీ యాత్ర 10రో॥, జనవరిలో పూరీ, కలకత్తా, వైద్యనాథ్ యాత్ర 8రో॥ & కాశీలో 9ని॥ యాత్ర. జంగం శ్రావణ్ స్వామి. ఫోన్ : 9704841370, 9491010560 [HA-11717]
- 01/09 హంపి, తుంగభద్ర డ్యాం, గోకర్ణ, మూకాంబిక 29/09 కాశీలో 9ని. 14/10 రామేశ్వరం, అరుణాచలం, 15/11 8జ్యోతి, 5 ద్వారకలు, సంప్ర: భాస్కర రావు, ఫోన్ : 9848486847 [H-189458]

Urgently Required
Delivery Boys/ Bikers in Hyderabad
Full / Part Time
Salary : Upto 25,000/- to 35,000/-
040-45206109

Wanted

- సిటింగ్ జాబ్స్-టెలికాలర్స్, యాంకర్స్, రిసెప్షనిస్ట్, వీడియో ఎడిటింగ్, రిపోర్టర్లు, పాస్టర్లు, డ్రైవర్లు, వంట మనిషి, ఆయాలు, హెల్పర్స్. జీ: 10-20K+ ఫ్రీ హాస్టల్ @ 9505261777 [H-189242]
- Office Assistant Cum Receptionist any Degree Sal+ Hostel, ఇంటి వద్దనే ఉండే ఆడ పనిమనిషి కావలెను, భోజనం+వసతి, Hyd, Dr. Srinivas. Ph: 9849596707 [HA-13962]
- భారతదేశంలోనే REAL రంగంలో ప్రథమ స్థానంలో గల పెద్ద సంస్థలోకి Manager's కావలెను 1-2 Lac సంపాదన, GV Reddy. ఫోన్ : 9491337309. [H-189238]
- హాస్పిటల్ క్యాంటీన్‌లో పనిచేయుటకు బాయ్స్ కావలెను. జీతం: 12వేల వరకు. ఫ్రీ వసతి+భోజనం, వివేకానంద హాస్పిటల్ క్యాంటీన్, CM క్యాంప్ ఆఫీసు ప్రక్కన, బేగంపేట. ఫోన్: 9247192984, 8309998602 [H-189318]
- మాల్, సాగర్ హైవేలో ఫామ్ హౌస్‌లో వ్యవసాయం చేయుటకు కుటుంబం కావలెను. సంప్ర: 9885101099. [HA-423]
- ప్రముఖ బ్యాంక్ DSA లో పనిచేయుటకు లేడీ, (F) టెలికాలర్స్ & Male మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను (వర్క్ ఫ్రం హోం కూడ కలదు) Qly: 10th-ఇంటర్, జీతం 10K+ ఇన్సెంటివ్స్ సంప్ర: 8008897640. [H-788799]
- హైదరాబాద్ లి॥ కం॥కి సెక్యూ॥గార్డ్స్, సె॥ సూ॥వైజర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్ స్త్రీ, అ॥ సూ॥వై॥ హెల్పర్స్, హౌస్‌కీపింగ్ సిబ్బంది స్త్రీ/పు కావలెను. Qly:10th-Degree, ఫోన్.9491932539 [H-788795]
- జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-11727]
- ఆల్ ఇండియా మార్కెట్ గల మా ఫార్మా కంపెనీకి అనుభవం గల లేక ట్రైనీ సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం+TA DA లతో మరియు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఫోన్ : 9515906315. [H-780739]
- సహారా ఆఫీస్‌లో అకౌంటెంట్‌గా ఉద్యోగం చేయుటకు 5సం॥ల అనుభవము మరియు కంప్యూటర్ నాలెడ్జ్ గల వారు కావలెను. జీతం: 25000, ఫోన్: 9701238229, kingsun.srikanth@gmail.com [H-781254]
- శ్రీ సాయి హోం కేర్ 24/7 మా వద్ద వుండి మంచంమీద ఉన్న వృద్ధులకు సేవ చేయుటానికి, పిల్లలను చూడటానికి పని వారు కావలెను. ఫోన్ : 9533909627, 9494071023 [H-780941]
- జాబ్ గ్యారెంటీ మా కంపెనీ కొరకు మహిళలు వెంటనే కావలెను. ఫ్రీ రూమ్+ భోజనం +జీతం: 15-30వేల వరకు, (ఏజెంట్స్‌కి 5000 కమీషన్) ఫోన్ : 8886733008 [H-788931]